

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం

www.Janaswaram.com


జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 4 | సంచిక : 329 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : 12 - 06 - 2025 | పేజీలు : 6


## నేడు తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం ప్రారంభం

**- కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది**
**- ఈ సందర్భంగా రేపు తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం ప్రారంభం**
**- రేపే తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం**
**- 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు**
**- ఈ పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ. 8,745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం**

**అమరావతి, జూన్ 11 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలు చేయనున్నట్లు ఏపీలోని కూటమి ప్రభుత్వం వెల్లడించింది. రేపే తల్లికి వందనం నిధులు విడుదలకు ప్రభుత్వం నిర్ణయించింది. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు రేపు ఖాతాల్లో జమ చేయనున్న ప్రభుత్వం తెలిపింది. కాగా, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది. దీంతో 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపజేయనుంది. ఇందులో భాగంగా తల్లుల ఖాతాల్లో రేపు ప్రభుత్వం రూ. 8,745 కోట్లు జమ చేయనుంది. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు కానుంది. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. పథకం విధి విధానాలను ఖరారు చేస్తూ అధికారులు ఇవాళ జీఓ విడుదల చేయనున్నారు. ఇక, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ విద్యార్థుల తల్లులకు శుభవార్త అందించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా




'తల్లికి వందనం' పథకం అమలుకు ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. వీరి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం మొత్తం రూ. 8745 కోట్లు జమ చేయనుంది. ఒకటో తరగతిలో కొత్తగా అడ్మిషన్ పొందే చిన్నారులతో పాటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తు చేశారు.


## జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ రాళ్ల దాడి.. చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

**అమరావతి, జూన్ 11 (జనస్వరం) :** ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్త ఘటనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, పోలీసులపై దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను ఆయన ఆదేశించారు. రైతుల పరామర్శ పేరుతో పర్యటనకు వెళ్లి శాంతిభద్రతల సమస్యలను సృష్టించడం ఏమిటని జగన్‌పై ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం పొదిలిలో పర్యటించారు. ఈ సందర్భంగా, అమరావతి రైతులు, మహిళలను కించపరిచేలా సాక్షి టీవీలో చర్చా కార్యక్రమం ప్రసారం చేశారంటూ గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. సాక్షి ఛైర్‌పర్సన్, జగన్ సతీమణి భారతి రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ పలువురు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే, జగన్ పొదిలి పర్యటన నేపథ్యంలోనూ కొందరు నిరసన తెలిపారు. పొదిలి మెయిన్ రోడ్డు సెంటర్‌లో జగన్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ నిరసన ప్రదర్శన ఉద్రిక్తతకు దారితీసింది. కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరసన తెలుపుతున్న రైతులు, మహిళలపై రాళ్లు రువ్వినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనలో పలువురు మహిళలతో పాటు కొందరు పోలీసులకు కూడా గాయాలయ్యాయి.



దీంతో వైసీపీ నాయకుల తీరుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మహిళలపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ బలంగా వినిపించింది. ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రైతుల పరామర్శ పేరుతో వెళ్లి ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని ప్రశ్నించారు. రైతుల కోసం వెళ్లినప్పుడు జిల్లా వ్యాప్తంగా జన సమీకరణ ఎందుకు చేశారని నిలదీశారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే, దాన్ని అలుసుగా తీసుకుని దుర్వినియోగం చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ ఘటనలో బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఉపేక్ష వద్దని స్పష్టం చేశారు.

## అమరావతి మహిళలపై వ్యాఖ్యలు: జర్నలిస్టు కృష్ణంరాజు అరెస్ట్



**అమరావతి, జూన్ 11 (జనస్వరం) :** రాజధాని అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో, అసభ్యకర వ్యాఖ్యల కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కృష్ణంరాజును భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను విచారణ నిమిత్తం మంగళగిరికి తరలిస్తున్నట్లు సమాచారం. వైసీపీ అనుబంధ సాక్షి టీవీలో ప్రసారమైన ఓ చర్చా కార్యక్రమంలో జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అందులో పాల్గొన్న కృష్ణంరాజు "రాజధాని అమరావతి వేశ్యల రాజధాని" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రసారమైన వెంటనే రాష్ట్ర ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులతో పాటు సాక్షి యాజమాన్యం కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల ఆందోళనలు జరిగాయి. ఈ వ్యాఖ్యలపై రాజధాని ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు పోలీస్ స్టేషన్లలో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించింది. తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఈ విషయాన్ని జాతీయ మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. ఇదే కేసులో, సాక్షి టీవీ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయనకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. తాజాగా కృష్ణంరాజు అరెస్టుతో ఈ కేసులో దర్యాప్తు మరింత ముమ్మరం కానుంది.

## గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం.. ఏడాది పాలనపై మంత్రి నాదెండ్ల మనోహర్

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ఆర్థికంగా కుదేలైందని, అటువంటి క్లిష్ట పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో సవాళ్లను అధిగమిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

**గత పాలన వైఫల్యాలు, ఆర్థిక సవాళ్లు :**

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "గత ఐదేళ్ల అరాచక పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. వాటిని తిరిగి ప్రజలకు జవాబుదారీగా మార్చడానికి కొంత సమయం పట్టింది. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నడూ లేనంతగా దెబ్బతింది. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులున్నాయి. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, రైతుల నుంచి కొన్న ధాన్యానికి కూడా డబ్బులు జమ చేయకపోవడం వంటివి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చాయి," అని వివరించారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పెన్షన్ల కోసం ఏటా 37 వేల కోట్ల రూపాయలు నగదు రూపంలో ఖర్చు చేయడం, ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించడం వంటివి తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గుంతలమయమైన రహదారులను బాగుచేయడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధిలో స్పష్టమైన మార్పు :**

వైసీపీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఖండిస్తూ, "సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దీపం గ్యాస్ పథకం కింద కోటి మందికి మొదటి విడతలో, 92.50 లక్షల మందికి రెండో విడతలో లబ్ధి చేకూర్చాం. రైతుల నుంచి రబీలో 8,300 కోట్లు, ఖరీఫ్‌లో 3,800 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. గత ప్రభుత్వం కేవలం 1,650 కోట్లతోనే కొనుగోలు చేసింది. పారదర్శకంగా, టెక్నాలజీని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా సన్నకారు రైతులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నాం," అని మనోహర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పౌరసరఫరాల శాఖలో 15 వేల కోట్ల రుణాలుంటే, వైసీపీ ఐదేళ్లలో దాన్ని 41,150 కోట్లకు పెంచిందని, ఇప్పుడు తమ శాఖ బ్యాంకులనుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**కేంద్ర సహకారం, పవన్ కళ్యాణ్ పాత్ర :**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి నూటికి నూరు శాతం అండగా నిలుస్తోందని మంత్రి మనోహర్ తెలిపారు. "అమరావతి, పోలవరం విషయాల్లో కేంద్రం పూర్తి సహాయం అందిస్తోంది. ఇప్పుడు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోంది," అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలసీ రూపకల్పనలో, ఎన్నికల వాగ్దానాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. "కూటమిలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదని, ముఖ్యమంత్రి చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని పవన్ కళ్యాణ్ గారు మాకు ఎప్పుడూ సూచిస్తుంటారు. కూటమిలో జనసేన పార్టీకి అందరికన్నా ఎక్కువ బాధ్యత ఉంది, ఎందుకంటే మూడు పార్టీలు కలిసి రాష్ట్రానికి మంచి చేయాలన్నదే మా ఆకాంక్ష," అని మనోహర్ ఉద్ఘాటించారు.



**పౌరసరఫరాల శాఖలో సంస్కరణలు :**

పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. "కష్టపడి పండించిన రైతుకు ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే 12,800 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది ఒక అద్భుతమైన మార్పు. రేపటి నుంచి మధ్యాహ్న భోజన పథకం ద్వారా రాష్ట్రంలోని 41,000 ప్రభుత్వ పాఠశాలలు, 3,900 సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు సన్న బియ్యాన్ని 25 కిలోల ప్యాకెట్లలో క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నాం. పాఠశాల విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టాం," అని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికీ రేషన్ విధానం విఫలమైందని, 9,260 వ్యాన్లు కొనుగోలు చేసి 1,650 కోట్ల ఆర్థిక నష్టం కలిగించారని ఆరోపించారు. తాము ఇప్పుడు 29,760 ఫెయిర్ ప్రైస్ షాపులను బలోపేతం చేసి, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు (15.74 లక్షల కుటుంబాలకు) నేరుగా ఇంటికే సరుకులు అందిస్తున్నామని, ఇప్పటికే 78% డెలివరీలు పూర్తయ్యాయని చెప్పారు.

## జీవితం - వి "చిత్రం"




## ఈరోజు పంచాంగం వేళలు

**తేదీ : 12 జూన్ 2025**
**తిథి : శుద్ధి విదియ ( మ : 2.01 వరకు )**
**నక్షత్రం : ధనిష్ట ( తె 5.52 వరకు )**
**బ్రహ్మముహూర్తం : తె 5.16 నుండి తె 6.01 వరకు**
**రాహుకాలం : ఉ 11.08 నుండి మ 12.33 వరకు**
**యమగండం : మ 3.24 నుండి సా 4.49 వరకు**
**వర్జ్య కాలం : మ 12.37 నుండి మ 2.17 వరకు**

## ఈరోజు నమాజ్ వేళలు

**తేదీ : 12 జూన్ 2025**
**ఫజర్ : 5.35 ఉదయం**
**సూర్యోదయం : 6.48 ఉదయం**
**జొహర్ : 12.34 మధ్యాహ్నం**
**అసర్ : 3.52 సాయంత్రం**
**మఘ్రిబ్ : 6.19 సాయంత్రం**
**ఇష : 7.32 సాయంత్రం**







# ఎడిటోరియల్

## ఆటపాటలకు స్వస్తి - చదువులతో కుస్తీ

- **నేటి నుంచి చదువు 'కొను'**
- **భయపెడుతున్న బడి ఫీజు**
- **కొండెక్కిన కార్పొరేట్ విద్య**
- **తల్లిదండ్రులపై చదువుల భారం**
- **ఫీజుల వసూళ్లలో ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం**
- **పర్యవేక్షణను మరిచిన విద్యాశాఖ**




వేసవి సెలవులు పూర్తవడంతో విద్యార్థులు ఆటపాటలకు స్వస్తి పలికి చదువులతో కుస్తీ పట్టేందుకు సిద్ధమయ్యారు. జూన్ నెల వచ్చిందంటే తల్లిదండ్రులకు దడ పుట్టిస్తుంది. ఒకవైపు పాఠశాలలు ప్రారంభం అవడం మరోవైపు ఇదే నెలలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. బడి ఫీజు భయపెడుతోంది. దీంతో చదువుల భారం తల్లిదండ్రులపై పడుతోంది. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నాయి. పర్యవేక్షణను విద్యాశాఖ మరిచిపోవడంతో కార్పొరేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. సామాన్య, మధ్య తరగతి కుటుం బాలపై జూన్ భారం పెను సవాల్ మారుతోంది. స్కూళ్లకు వెళ్లే పిల్లలు న్న కుటుంబాల్లోని ఇంటి బడ్జెట్ లెక్కలన్నీ తారుమారవుతున్నాయి. దీంతో కార్పొరేట్ విద్య ఆర్థిక పరిస్థితులను తలకిందులు చేస్తుంది. ఇప్పటికే నిత్యావసరాలు, పెట్రోల్, గ్యాస్, విద్యుత్ ధరలు పెరిగి సగటు జీవన మనుగడ అందోళిన కరంగా మారిం ది దీనికి తోడు ఇప్పుడు పిల్లల చదువుల భారం రెట్టింపుపై కూర్చుంది. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ఎంత ఖర్చు చేసేందుకైనా వెనుకాడడం లేదు. నెల సంపాదనలో అగ్రభాగాన్ని పిల్లల చదువులకు ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రతి నెలా ఏదో రకంగా ఖర్చులకు సంపాదన సరిపోతుంది. కానీ ఈ నెల మాత్రం ఆర్థిక ఇబ్బందులు రెట్టింపు అయ్యాయి. అదే అదునుగా తీసుకుని ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలు జేబులు గుల్ల చేస్తున్నారు. దీంతో కూడా బెట్టుకున్న డబ్బులు సరిపోక అప్పులు చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. జూన్ నెల వచ్చిందంటేనే మధ్య తరగతి కుటుంబాల వారు హడలిపోతున్నారు. ఏడాదంతా సంపాదించిదాచిన సొమ్మంతా పిల్లల చదువుకోసం (ప్రైవేటు విద్యాసంస్థలు చెల్లించినా సరిపోతుందా..! లేదా అని ఆందోళన వెందుతున్నారు. షాపింగ్ మాల్స్ ను తలపిస్తున్న కార్పొరేట్ విద్య అంతా అపార్ట్మెంట్ లల్లో చదువుతో పాటు అమ్మే యూనిఫాం, పుస్తకాలు, పెన్నులు, బూట్లు టైలు ఇలా... సగైరా వస్తువులు కొనుగోలు చేసే శక్తిని ఇవ్వమని ఇలవెల్పులను వేడుకుంటున్నారు. విద్యా సంవత్సరం వచ్చిదంటే స్కూళ్లకు వెళ్లే పిల్లలున్న ఇంట ఒక్కటే టెన్షన్.. ఇంటి బడ్జెట్ లెక్కలన్నీ తరుమారవుతాయి. సామాన్య మధ్య తరగతి పై జూన్ పెను భారంగా మారుతోంది. ఆర్థిక పరిస్థితులను తలకిందులు చేస్తుంది. ఇప్పటికీ నిత్యావసరాలు, పెట్రో, డీజిల్, గ్యాస్, కరెంటు ధరలు పెరగడంతో సామాన్యుల జీవన మనుగడ ఆందోళనకరంగా మారింది. ఈ నేపథ్యంలో పిల్లల చదువుల కోసం వెచ్చించాల్సిన మొత్తం రెట్టింపై కూర్చుంది. జేబుకు చిల్లు పడుతున్నా నాణ్యమైన చదువు లభిస్తుందని భావించి తల్లిదండ్రులు ప్రైవేటు విద్యా సంస్థల వైపే మొగ్గు చూపుతున్నారు. ర్యాంకులు, క్రమశిక్షణ తదితర వివరాలను పది మందితో చర్చించి మరీ ఇటుగా అడుగులు వేస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటికే అడ్మిషన్ ఫీజు పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాయి. పుస్తకాలు వచ్చేశాయి! వచ్చి తీసుకెళ్లండి అంటూ స్కూళ్ళ నుంచి ఫోన్లు వస్తుండటంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది.

**ఫీజులే ప్రధానం... :**

జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఫీజులను చూసి తల్లిదండ్రులు భయపడుతున్నాయి. వాటి ప్రస్తావన వస్తేనే వణుకు వస్తోంది. ప్రైవేటు పాఠశాలల్లో నర్సర్ ఎల్ కేజీ, యూకేజీలో చేర్చాలంటే రూ.15 నుంచి రూ.20 వేల వరకు చెల్లించాల్సిందే!ఒకటి నుంచి మూడో తరగతి వరకు రూ.20 నుంచి రూ.25 వేలు, నాలుగు మంచి ఏడో తరగతి వరకు రూ.180 నుంచి రూ.35 వేల వరకు ఇలా ఫీజులు రూపంలో వసూలు చేస్తున్నారు. ఇక కళాశాలల విషయానికొస్తే పలు కార్పొరేట్ విద్యా ఇంటర్ ఫీజు లైతే రూ.60 నుంచి రూ.80 వేల వరకు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. ఫీజులు వెల్లించడం ఒక ఎత్తయితే.. పిల్లల యూనిఫాం, ఇతర సామాగ్రి కొనుగోళ్లు మరో ఎత్తు. సామాగ్రి ఖర్చుకూడా ఫీజులకు సమానంగా కనిపిస్తున్నాయి. విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించినప్పుడే వారికి పాఠశాలలకు సంబంధించిన యూనిఫాం కోనుగోలు చేయాల్సి ఉంటుంది. దానితో పాటుగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, పూ. బ్యాడ్జీ వంటివి అక్కడే కొనుగోలు చేయాలి. సామగ్ర బయట కొనుగోలు వేస్తామంటే కుదరవు. వీటన్నింటినీ గుంప గుత్తంగా ఒక రేటు నిర్ణయించి పాఠశాలల్లోనే కొనాల్సిందే.

**ప్రతి ఏటా పెరుగుతున్న ఫీజులు :**

ప్రతి ఏటా చదువులకు సంబంధించి ఖర్చులు పెరిగిపోతున్నాయి. నర్సరీ నుంచే వేలకు వేలు ఫీజులను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. ఒక్కో తరగతి పెరిగే కొద్దీ ఇరవై శాతం వరకు ఫీజులను పెంచేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల స్థాయిని బట్టి ఫీజులు నిర్ణయిస్తున్నారు. ఇలా ఖర్చులన్నీ జూన్ నెలలో ఒకే సారి రావటంతో తల్లిదండ్రులకు భారంగా మారుతోంది. ఇదిలా ఉండగా విద్యార్థులను ఇంటి నుంచి పాఠశాలకు చేర్చడానికి కనీసం రూ.10 వేల వరకు రవాణా ఖర్చుల కింద వసూలు వేస్తున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అన్ని విద్యా సంస్థలు ఇదే విధానం పాటిస్తున్నాయి. మనం సొంతగా ఆటో మాట్లాడుకున్నా ఏడాదికి అంతే మొత్తం అవుతుంది. ఇలా జూన్ నెల. వచ్చిందంటే విద్యార్థుల తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దోపిడీలను నియంత్రించి, సామాన్యుడికి చదువులు అందుబాటులో ఉండేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**గజ్జల శేషారెడ్డి**
**సీనియర్ పాత్రికేయులు**
**పులివెందుల**

## డొక్కా సీతమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**విజయవాడ, జూన్ 11 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ప్రముఖ పౌరహిత సేవాసంస్థ డొక్కా సీతమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం 332 మంది పాదచారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ అవుటుపల్లి విజయ కుమారి గారు నేతృత్వం వహించారు. డొక్కా సీతమ్మ సేవా మార్గాన్ని అనుసరిస్తూ, ఈ ట్రస్ట్ నెలకు ఒకసారి వివిధ రకాల వంటకాలతో విందుభోజనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కార్యక్రమంలో సంసాని విజయలక్ష్మి, గుబ్బల జ్యోతిలతో పాటు ఇతర మహిళా సభ్యులు స్వయంగా వంట చేసి, ఎంతో ప్రేమతో వచ్చిన వారికి వడ్డించడమే కాకుండా, భోజనాన్ని ఒక పండుగలా మార్చారు. వీరి సమష్టి కృషి డొక్కా సీతమ్మ స్ఫూర్తికి అద్దంపడుతుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, ట్రస్ట్ సభ్యులను అభినందించారు. డొక్కా సీతమ్మ సేవా భావనను సమాజంలో నేటికీ ప్రజలు కొనసాగిస్తున్న తీరును ఆయన ప్రశంసించారు. పాదచారుల శ్రేయస్సు కోసం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. అన్నదానం అనంతరం పాదచారులు, భాగస్వాములు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ట్రస్ట్ సభ్యుల సేవాభావం ప్రశంసలకు పాత్రమైంది.

## అమ్మ మాట.. అంగన్వాడీ బాట.. ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 12 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ నగర్ డివిజన్ ఆరోగ్య నగర్ అంగనవాడి కేంద్రంలో ఏర్పాటు చేసినా అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చైల్డ్ & ఉమెన్ వెల్ఫేర్ డైరెక్టర్ నిర్మల క్రాంతి వెస్లీ, రహమత్ నగర్ కార్పొరేటర్ సియన్ రెడ్డి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ అక్కేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మూడేళ్లు పైబడిన చిన్నారులందరిని అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



అనాథ బాలకార్మికులం
కామాంధులు తిని వదిలేసిన చిదిమేసిన
ఎంగిలి విస్తరాకులం మేము
మేము అనాథ బాలకార్మికులం..
బతుకు కోసం మెతుకుకోసం పోరాటం చేస్తున్న
ఆరవ పంచభూతమైన
ఆకలికి వారసులం మేము
మేము అనాథ బాలకార్మికులం..
రోజంతా మస్తు పని చేస్తాం..
కడుపును పస్తులు ఉంచుతాం..
వెట్టిచాకిరి చేస్తున్న భావిభారత పౌరులం మేము..
మేము అనాథ బాలకార్మికులం..
సమాజంలో తన్నులు తిట్లు అవార్డులు పొందిన
ఉదయిస్తున్న సూర్యులం మేము
మేము అనాథ బాలకార్మికులం..
ఇరానీ హోటల్ నుండి ఇటుకల బట్టీల వరకు అంతట
కట్టు బానిసలమై జీవనోపాధి కోసం
బాల్యాన్ని బలిపశువులుగా చేస్తూ..
మోములో మోదమంటే ఎరగనోల్లం మేము..
మేము అనాథ బాలకార్మికులం..
మేము అనాథ బాలకార్మికులం..
బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం
బంగరు భవితకు బాటలు వేద్దాం!!

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12) సందర్భంగా.. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి మనం అంతా కలిసి పనిచేయాలని ముఖ్యంగా ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని కోరుకుంటూ.. వారికి మంచి రోజులు రావాలని కోరుకుంటూ...



**కవిత రచయిత :**
**మంజుల పత్తిపాటి (కవయిత్రి)**
**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్,**
**యాదాద్రి భువనగిరి జిల్లా,**
**తెలంగాణ రాష్ట్రం.**


## విశాఖ యోగా శిబిరానికి ప్రధాని వర్చువల్‌గా హాజరుకావాలి

- **కరోనా, వాతావరణ పరిస్థితుల మధ్య తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ, జూన్ 11 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** ఈ నెల 21న విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న మెగా యోగా దినోత్సవ కార్యక్రమానికి వర్చువల్ రూపంలో మాత్రమే హాజరుకావాలని ప్రధాని నరేంద్ర మోదీకి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం న్యూఢిల్లీలోని ప్రధాని కార్యాలయంలో బి.వి.రామ్ దీనిపై అధికారికంగా వినతిపత్రం సమర్పించారు. "మీ ఆరోగ్యం దేశానికి చాలా విలువైనది. కరోనా కేసులు పెరుగుతుండగా, వర్షాకాలంతో రాబోయే రోజుల్లో వాతావరణం అనుకూలించకపోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ పరిస్థితుల్లో ఆరు లక్షల మందితో నిర్వహించనున్న యోగా శిబిరానికి మీరు భౌతికంగా హాజరుకాకుండా, వర్చువల్‌గా పాల్గొనాలని మనవి చేస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. అంతేగాక, మాస్ గ్యాదరింగ్స్ వల్ల ఏర్పడే ప్రమాదాలు కుంభమేళా, బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనల ద్వారా సాక్షాత్కరించాయని రామ్ పేర్కొన్నారు. గ్రామ, మండల స్థాయిల్లో చిన్నయినా సార్థక సమావేశాలు నిర్వహించడం ఉత్తమమని సూచించారు.

**విశాఖలో శాంతి భద్రతలు లయబారుతున్నాయి :**

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ తనపై జరిగిన దాడిపై కేంద్ర హోం మంత్రికి ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం గాజువాకలో మే 12న జరిగిన ఘటనలో టీడీపీ నేత, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అనుచరులు తనపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. "కోట్లాది విలువైన కేంద్ర ప్రభుత్వ భూముల కబ్జా ప్రక్రియను నేను వెలికితీయగా, అప్పటి నుంచి బెదిరింపులు, దాడులు జరుగుతున్నాయి. హోటల్ బెస్ట్ వెస్ట్రన్ రామచంద్ర రెసిడెన్సీలో నాపై 100 మందితో దాడి చేశారు," అని బి.వి.రామ్ వివరించారు. హాస్పిటల్ రిపోర్టుల్లో గాయాలున్నాయని నిర్ధారణ అయినా, పోలీస్ శాఖ కేసు నమోదు చేయలేదని, సీసీటీవీ ఫుటేజ్ సేకరణలోనూ విఫలమైందని ఆరోపించారు. కలెక్టర్ జోక్యంతో విచారణ ప్రారంభమైనా, ఇప్పటివరకు చర్యలు లేవని తెలిపారు. తాను చేసిన కృషికి భద్రత కల్పించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రిని కోరారు.




**హిందూ ధర్మాన్ని అవమానించేలా మంత్రి లోకేష్ ప్రవర్తన :**

హిందూ ధర్మాన్ని అవమానించే విధంగా మంత్రి లోకేష్ ప్రవర్తించారని బి.వి. రామ్ ఆరోపించారు. హైందవ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే బీజేపీ ఈ వ్యవహారంపై స్పందించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీ.జీ. భరత్ను బి.వి. రామ్ కలిసిన విషయాన్ని కూడా ఆయన పేర్కొన్నారు.

## పెంపుడు జంతువులతో మానసిక ప్రశాంతత

- **జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఒంటరితనానికి దూరం**
- **మార్స్, కామ్ సర్వేలో వెల్లడి**

**హైదరాబాద్, జూన్ 12 (జనస్వరం) :** పెంపుడు జంతువులతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మార్స్, కామ్ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఈ సందర్భంగా మార్స్ పెట్‌కేర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సలిల్ మూర్తి మాట్లాడుతూ వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన గ్లోబల్ కంపెనీ మార్స్ అన్నారు. పెంపుడు జంతువుల సంరక్షణ, ఫుడ్స్, స్నాక్స్ రంగాల్లో ప్రముఖంగా ఉందన్నారు. మానసిక ఆరోగ్య రంగంలో ముందున్న కామ్ తో కలిసి ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన అతిపెద్ద సర్వే ఇదన్నారు. యూగవ్ నిర్వహించిన ఈ అధ్యయనం ఇరవై దేశాలలో ముప్పై వేల పెంపుడు జంతువుల యజమానులపై ఈ సర్వే సాగిందన్నారు. ఇందులో భారతదేశంలోని యజమానులపై ప్రత్యేకంగా విశ్లేషణ జరిగిందన్నారు. పెంపుడు జంతువుల వల్ల మానసిక ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉన్నాయని గతంలో ఎన్నో అధ్యయనాలు చెబుతున్నా.. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన సర్వే మాత్రం భారతదేశంతో సహా ఇతర దేశాల్లో పెంపుడు జంతువుల యజమానుల ఆందోళన, పని, ఒత్తిడి, నిద్రలో ఆటంకాలు, సోషల్ మీడియా వల్ల అలసట, భావోద్వేగం తదితర మెరుగుపరిచే విధానాలను వివరంగా విశ్లేషించిందన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ లాభాలు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి మార్కెట్లలో స్థిరంగా కనిపించాయని, భారతదేశం ప్రత్యేకంగా ఉందన్నారు. 92 శాతం మంది భారతీయ పెంపుడు జంతువుల యజమానులు స్క్రీన్ టైమ్ తగ్గిందని చెబుతుండగా, ప్రపంచ సగటు ఇది 74 శాతం మాత్రమేనన్నారు. 93 శాతం మంది పని సమయంలో నిత్యం బ్రేక్ తీసుకుంటామని (ప్రపంచ సగటు 77 శాతం) చెప్పారు. 82 శాతం మంది తమ పెంపుడు జంతువులతో మాట్లాడటంతో ఎంతో రిలాక్స్ అయ్యామని (ప్రపంచ సగటు 77 శాతం శాతం) పేర్కొన్నారు. 79 శాతం మంది భారతీయులు నిద్ర బాగా పడుతుందన్నారు. ఇది అమెరికాలో 55 శాతం బ్రిటన్‌లో 43 శాతం మాత్రమేనన్నారు. 88 శాతం మంది భారతీయులు పెంపుడు జంతువుల వల్ల ఎక్కువగా ఆలోచించడాన్ని తగ్గించామని పేర్కొన్నారు. 76 శాతం మంది పెంపుడు జంతువుల వల్ల ప్రస్తుత క్షణాలను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు, మనస్సు ఎంతో హాయిగా ఉందని తెలిపారు. సర్వేలో బయటపడిన విషయాలు భావోద్వేగంగా ఉండడంతో పాటు అత్యంత ముఖ్యమైనవిగా మారాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 82% మంది పెంపుడు జంతువుల యజమానులు – తమ పెంపుడు జంతువుతో మాట్లాడినప్పుడు ఎంతో రిలాక్స్ అవుతామన్నామని పేర్కొన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, మన జీవితాల్లో పెంపుడు జంతువుల పాత్ర ఎంతో స్పష్టంగా చెబుతున్నాయన్నారు. మార్స్ పెట్‌కేర్ ఇండియా లక్ష్యం 'ఏ బెటర్ వరల్డ్ ఫర్ పెట్స్' అన్నారు. అంటే కేవలం పెంపుడు జంతువులకు మాత్రమే కాదని, దయామయ సమాజాన్ని నిర్మించడానికి సంబంధించిందన్నారు. పెంపుడు జంతువుల దత్తతను ప్రోత్సహించడం, అవగాహన పెంచే కార్యక్రమాల ద్వారా పెంపుడు జంతువులకు అనుకూలమైన భారతదేశాన్ని రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇది కార్యాలయం నుంచే ప్రారంభమవుతుందని చెప్పారు. హైదరాబాద్‌లోని మా ఆఫీస్ పెంపుడు జంతువులకు అనుకూలంగా రూపొందించబడి ఉందన్నారు. 'పెట్ అసోసియేట్స్' మాయా, మైలో, మా మార్స్ పెట్‌కేర్ కుటుంబంలో భాగం అన్నారు. ఈ సందర్భంగా కామ్ చీఫ్ కంటెంట్ ఆఫీసర్ గ్రెగ్ జస్టిస్ మాట్లాడుతూ పెంపుడు జంతువులు మానసిక ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతోందని ఈ డేటా స్పష్టంగా చెబుతుందన్బారు. అందుకే ప్రపంచంలోని ప్రముఖ పెట్‌కేర్ సంస్థ మార్స్‌తో భాగస్వామ్యం అయ్యామన్నారు. కోట్లాది మంది తమ జీవనశైలిలో పెంపుడు జంతువులు శ్రేయస్సును ఎలా మెరుగుపరుస్తున్నాయో? సంతోషంగా పంచుకుంటూ, విభిన్నమైన మానసిక ఆరోగ్య మద్దతు మార్గాలను వెలుగులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.

## రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎస్ రాయవరం, జూన్ 11 (జనస్వరం) :** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో సోమవారం హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఎస్ రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో జరిగిన ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, భూమి పూజ చేసి సంప్రదాయంగా కాడెడ్లతో నాగలి పట్టి పొలం దున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత రైతులకు రాయితీపై విత్తనాలను పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ 80 శాతం రాయితీపై డ్రోన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, రైతులకు ఆధునిక సాంకేతికత ఆధారంగా పరికరాలు అందించడమే లక్ష్యమన్నారు. డ్రోన్ల సాయంతో ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనులను సులభతరం చేసుకుంటున్నారని చెప్పారు. రైతుల సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రైతు దేశానికి వెన్నెముకలాంటివారని అభిప్రాయపడ్డారు. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## తప్పిపోయిన బాలుడు సేఫ్

**పులివెందుల, జూన్ 11 (జనస్వరం) :** స్థానిక మారుతీ హాల్ సమీపంలో తిరుగుతూ కనిపించిన ఒక చిన్నారిని స్థానికులు గుర్తించారు. చిన్నారి పేరు, చిరునామా చెప్పలేకపోవడంతో బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. అనంతరం విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసు స్టేషన్కు వచ్చి చిన్నారిని తీసుకెళ్లారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**
**- శేరిలింగంపల్లి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్**

**శేరిలింగంపల్లి, జూన్ 11 (జనస్వరం) :** ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం.2, స్ట్రీట్ నెం.3 ప్రాంతాల్లో నెలకొన్న పలు మౌలిక వసతుల సమస్యలపై జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "డివిజన్ సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ, అసంపూర్ణంగా ఉన్న పనులను త్వరలో పూర్తి చేయనున్నాం. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా ఇంటింటికీ తిరిగి తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు చూపుతున్నాం," అని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, మంచి నీటి సరఫరా, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు సింగ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సత్తార్, అర్జున్, సత్యనారాయణ, సదానంద్, ఇబ్రహీం, ముకేష్ సింగ్, విజయ్ సింగ్, గణేష్, ప్రకాశ్, చరణ్ తదితర స్థానిక వాసులు పాల్గొన్నారు.




# మైలవరం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం

**- త్వరలో సీఎం చంద్రబాబుకు డాక్యుమెంటేషన్ అందజేత**
**- స్వర్ణాంధ్ర విజన్–2047 సమీక్ష సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ కీలక వ్యాఖ్యలు**

**ఇబ్రాహీంపట్నం, జూన్ 11 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** మైలవరం నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా తీసుకుని రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్–2047 ప్రణాళికను త్వరలో సీఎం చంద్రబాబు నాయుడుకు అందజేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. బుధవారం ఇబ్రాహీంపట్నం మండలం గొల్లపూడిలోని శ్రీ సాయిదత్త కళ్యాణ మండపంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన విజన్–2047 సమీక్ష సమావేశంలో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని మాట్లాడుతూ, "ఎన్టీఆర్ జిల్లాలో హార్టికల్చర్ గనుక ఎక్కడ ప్రసిద్ధి చెందిందంటే అది మైలవరం నియోజకవర్గంలోనే. రాజధాని ప్రాంత అభివృద్ధి దృష్ట్యా ముందుండేలా హార్టికల్చర్ అభివృద్ధి జరగాలి" అని సూచించారు. జలహారతి కార్యక్రమం మళ్లీ ప్రారంభమైతే చిరు వ్యాపారులకు ఉపాధి, పర్యాటకులకు ఆకర్షణగా మారుతుందని అభిప్రాయపడ్డారు. కృష్ణా నది తీరంలో చిన్నలంక ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని, వరదలను తట్టుకునేలా బోటింగ్ సదుపాయం కల్పించాలని, అలాగే కొండపల్లి ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. త్వరలో కొండపల్లి రైల్వే స్టేషన్‌ను శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైలవరం, అమరావతి రాజధానికి ముఖద్వారంగా మారే అవకాశముందని, వ్యవసాయం, తోటకూర, పర్యాటకం, క్రీడలు వంటి విభాగాల్లో విస్తృతంగా అభివృద్ధి చేయవచ్చని ఎంపీ వివరించారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ ఇన్‌చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల), సివిల్ సప్లై డీఎం, విజన్–2047 నోడల్ ఆఫీసర్ సతీష్, మైలవరం ఎం.డి.వో., కో-ఆర్డినేటర్ అనురాధ, తదితర ప్రభుత్వ అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రికి ఆత్మీయ సన్మానం

**తిరుపతి, జూన్ 11 (జనస్వరం) :** తిరుపతి పర్యటనకు బుధవారం విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి కేబీఆర్ ఫంక్షన్ హాలులో బీజేపీ నేతలు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. మంత్రిని మర్యాద పూర్వకంగా కలసి శాలువ, పూలమాలలతో సత్కరించి బీజేపీ పాటిష్టతకు చేపడుతున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిపల్లి భానుప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, నేతలు నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి, కోలా ఆనంద్ పాల్గొన్నారు.



# దెందులూరులో "ఏరువాక పౌర్ణమి " : నాగలితో దుక్కు దున్ని ప్రారంభించిన రైతులు

**దెందులూరు, జూన్ 11 (జనస్వరం) :** నాగరికత ఎంతగా ముందుకు సాగినా.. నాగలి లేనిదే పని జరగదు. రైతు లేనిదే పూట గడవదు. అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి. ఈ ఏరువాక పండుగను మండలంలోని దెందులూరు గ్రామంలో రైతులందరూ కలిసి రామదండు ఆధ్వర్యంలో మిరపల రాజేష్, సుగ్గుశెట్టి నూకరాజు,సంపంగి వేణుగోపాల తిలక్, కలపాల చంద్రశేఖర్ (బుజ్జి )దంపతులు , కొలుసు నాని. కొలుసు గణపతి.లూకాలాపు రామారావు  అధిక సంఖ్యలో మహిళలు, రైతులు పాల్గొని దుక్కు దున్ని ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ పనిముట్లు అన్నింటిని కడిగి శుభ్రం చేసి వాటికి పసుపు, కుంకుమలు అద్ది పూజించుకున్నారు. ఎద్దులకు శుభ్రంగా స్నానం చేయించి వాటి కొమ్ములకు రంగులు పూశారు. కాళ్లకు గజ్జలు కట్టి పసుపు కుంకుమలతో అలంకరించి హారతులు ఇచ్చారు. పొంగలిని ప్రసాదంగా చేసి ఎద్దులకు తినిపించారు. ఎద్దులకు పూలమాలలు వేసి పసుపు కుంకుమలతో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చి ఈ ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంటలు పండి కుటుంబం. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, కత్తిరి సుబ్బారావు లోకలాపు రామారావు, రాంబాబు, పసుపులేటి సత్యం, దెందులూరు, సత్యనారాయణపురం, ఉండ్రాజవరం, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## నిర్వాసితుల కోరుకున్న చోటే పునరావాసం కల్పించాలి


**వి.ఆర్.పురం, జూన్ 11 (జనస్వరం) :** పోలవరం ప్రాజెక్టు పరిధిలోని వడ్డిగూడెం, రాజుపేట, చిన్నమట్టపల్లి గ్రామపంచాయతీలకు చెందిన గిరిజనేతర నిర్వాసితులు తామిచ్చిన అభిప్రాయాన్ని గౌరవించి, తమకు కోరుకున్న ప్రాంతాల్లోనే పునరావాసం కల్పించాలి అంటూ అధికారులను కోరారు. ఈ మేరకు నిర్వాసితులు బుధవారం పోలవరం అడ్మిన్ స్టేవ్ కలెక్టర్ అభిషేక్‌ను కలుసి, తూర్పు గోదావరి జిల్లా గోకవరం, కోరుకొండ మండలాల్లో పునరావాసాన్ని కల్పించాలన్న అభ్యర్థనతో వినతిపత్రం సమర్పించారు. నిర్వాసితుల వినతికి కలెక్టర్ అభిషేక్ సానుకూలంగా స్పందించి, "మీకు న్యాయం జరగేలా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చినట్లు నిర్వాసితులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బొడ్డు సత్యనారాయణ, వడ్డాణపు రాజారావు, కడుపు రమేష్ తదితరులు ఉన్నారు.



# అధిక దిగుబడితో రైతులు ఆనందంగా ఉండాలి

**- సీఎం చంద్రబాబు సారధ్యంలో అన్నదాతలకు లబ్ధి**
**- 24 గంటల్లోనే ధాన్యం అమ్మకాలు నగదు జమ**
**- రైతుల తొలి పండగ ఏరువాక పౌర్ణమి**

**కోవూరు, జూన్ 11 (జనస్వరం) :** నాగరికత ఎంత పెరిగినా నాగలి లేనిదే పని జరగదని, రైతు లేనిదే పూట గడవదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండలం చౌకిచర్ల గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ప్రశాంతమ్మకు నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఎడ్ల బండిపై ఊరేగించుకుంటూ గ్రామానికి తీసుకువచ్చారు. అనంతరం వ్యవసాయ పనిముట్లకు ప్రశాంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్ల బండి పై ఎక్కి ఏరువాక పౌర్ణమి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించిన పండుగ ఏరువాక పౌర్ణమి అని డెల్టా ప్రాంతమైన కోవూరులో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, స్వర్ణాంధ్ర @2047 ద్వారా వ్యవసాయం, మత్స్యకార రంగం, రవాణా రంగాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు అన్నారు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంట కాలువలు ఎక్కడికక్కడ పూడిక తొలగించి రైతులకు మేలు చేశామన్నారు. ప్రభుత్వం దాన్యం అమ్మిన 24 గంటల్లోనే నగదు చెల్లించి రైతులను ఆదుకుందని చెప్పారు. రైతులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తిన మంత్రుల దగ్గర నుంచి అధికారుల వరకు ప్రతి ఒక్కరు స్పందిస్తున్నారని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం రైతులకు పంటలు బాగా పండాలని, అధిక దిగుబడులు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మి మురళి రెడ్డి, అలగర వినోద్ కుమార్, అశోక్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, ప్రభాకర్, విజయకుమార్, సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు రాఘవేంద్ర, కోటిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాకర్ల శ్రీను

**ఏలూరు, జూన్ 11 (జనస్వరం) :** ఏలూరు రూరల్ మండలం తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన జి, విజయ్ కుమార్ రాజును బుధవారం ఏపీ బిల్డింగ్ ఇతర నిర్మాణ సంఘం ఐఎఫ్టీయూ టౌన్ ప్రెసిడెంట్ కాకర్ల శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ కార్మిక వర్గం తరపున తన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు.



# శాకాహారాలు ముద్దు.. మాంసాహారం వద్దు..

**- నినాదంతో భక్తులు చింతపల్లిలో శాఖాహారంపై అవగాహన ర్యాలీ**

**చింతపల్లి, జూన్ 11 (జనస్వరం) :** మానవుల్లో ఆహింసా భావనను పెంపొందించాలన్న సంకల్పంతో బుధవారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ కూడలిలో శాకాహార ప్రచార ర్యాలీ నిర్వహించారు. శాకాహారాలు ముద్దు... మాంసాహారం వద్దు అనే నినాదాలతో సాగిన ఈ ర్యాలీని భీమసింగి పాకాలపాటి గురుదేవుల భక్తులు దేవి, రజిత, బంగారమ్మలు ఆధ్వర్యంలో నిర్వహించారు. జంతువులను ప్రేమతో పెంచే మానవుడు వాటిని హింసించి హత్య చేయడం అత్యంత దుర్మార్గమని వారు పేర్కొన్నారు. మన కుటుంబంలో మనం ఎలా సుఖంగా జీవిస్తున్నామో, అలాగే ఇతర జీవులు కూడా కాయగూరలు, పండ్లు, ఇతర శాకాహార పదార్థాలతో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సాధించవచ్చని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శాకాహారంపై సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు, త్రిమూర్తులు, సింహాద్రి, పండు తదితరులు పాల్గొన్నారు.






## దివ్యాంగులకు గృహఉకరణాల పంపిణీ

**పులివెందుల, జూన్ 11 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో బుధవారం సుమారు 30 మంది దివ్యాంగులకు గృహ ఉపకరణాలను పంపిణీ చేశారు. వైయస్ పురుషోత్తమ రెడ్డి కుమారుడు వైయస్ మైకేల్ సత్యానంద రెడ్డి జ్ఞాపకార్థం ఈ వస్తువులను అందజేశారు. మైఖేల్ మరణించినప్పటికీ ఆయన మధుర జ్ఞాపకాలు చిరస్మరణీయంగానిలిచిపోతాయనివిశ్రాంతిచీఫ్ఇంజనీర్‌ఫిలింకొనియాడారు.కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ డాక్టర్ రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం లక్ష్యం : ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**శంఖవరం, జూన్ 11 (జనస్వరం) :** రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, వారి అభ్యున్నతికి పాటుపడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. శంఖవరం మండలంలోని వజ్రకూటం, కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ సంధర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తైనదని, ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 4 మండలాల్లోనూ సుమారు 40 కోట్ల రూపాయిలతో సిసి రోడ్లు, బిటి రోడ్లు వేసామని, అంగన్వాడి భవనాలు నిర్మించామని, నేడు 12 కోట్ల రూపాయుల మేర అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో భాగస్వామిని చేస్తున్నట్లు తెలిపారు. తాను తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ తన భర్త దివంగత నేత వరుపుల రాజా తనకు నియోజకవర్గంలో ఒక మంచి కుటుంబ సభ్యుల్లాంటి పార్టీ శ్రేణులను అప్పగించారని, వీరందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానన్నారు. తాను చేస్తున్న అభివృద్ధికి సీఎం చంద్రబాబు, కూటమి నేతల సహకారం ఎనలేనిదన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్దే పరమావధిగా పని చేస్తుందన్నారు. రైతన్నలను ఆదుకునేందుకు రాయితీపై ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలను అందించడం, గోశాలలను మంజూరు చేయడం ద్వారా వ్యవసాయ రంగంపై రైతన్నలకు మక్కువ పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వజ్రకూటంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ ఆధ్వర్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే సత్యప్రభలకు ఘన స్వాగతం పలకగా సుమారు రూ.2కోట్లతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం కత్తిపూడిలో రాష్ట్ర టీఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు వెన్నా శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభకు ఘన స్వాగతం పలకగా, స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపాన్న నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. శంఖవరంలో ప్రత్తిపాడు నియోజకవర్గం టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో భారీ బాణా సంచా కాల్పులు, మేళ తాళాలతో ఎమ్మెల్యే సత్య ప్రభ కు  ఘన స్వాగతం పలకగా, డిఎల్ఎఫ్ నిధులు 59 లక్షలతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్, కరణం సుబ్రహ్మణ్యం, మేకల కృష, టీడీపీ నేతలు యాళ్ళ జగదీష్, బొదిరెడ్డి గోపాలకృష్ణ, జ్యోతుల పెదబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు బద్ది రామారావు, టీడీపీ నేతలు బొర్రా వాసు, వర ప్రసాద్, చింతనీడి కుమార్, బొర్రా లచ్చబాబు, బద్ది రామకృష్ణ, ఎంపీడీఓ ప్రసాద్, తహశీల్దార్ తాతారావు, ఇఓ అండ్ పిఆర్డీ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**హైదరాబాద్, జూన్ 12 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం, యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని వెంకటగిరి ప్రాంతంలోని ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో జూన్ 14న ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు అత్యాధునిక యంత్రాలతో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. "Massive Eye Camp" పేరుతో ఈ శిబిరాన్ని నిర్వాహకులు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తులు, స్థానికులు, కమిటీ సభ్యులు ఇతరులు తప్పనిసరిగా పాల్గొనాలని, ఈ పరీక్షల ద్వారా లబ్ధి పొందాలని కోరారు. ఈ శిబిరం ద్వారా అవసరమైన వారికి కనుగొనబడే చికిత్సా మార్గదర్శకాలను కూడా అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.

## ప్రత్యేక ప్రణాళిక ద్వారా మలేరియా నిర్మూలన

**పులివెందుల, జూన్ 11 (జనస్వరం) :** ప్రత్యేక ప్రణాళిక ద్వారా మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య పేర్కొన్నారు. నియోజకవర్గంలోని తొండూరు మండలం మల్లెల గ్రామంలో బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలించాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం చెత్తాచెదారం లేకుండా చేయడం, నీటి నిల్వలు లేకుండా డ్రైడే ఫ్రైడే పాటించడం, దోమతెరలు వాడటం రాత్రిపూట వేపాకు పొగ పెట్టడం వంటివి చేయాలన్నారు. మలేరియా వ్యాధి నుండి రక్షించుకోవడం మన కర్తవ్యం అన్నారు. మలేరియా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సోమేశ్వరి అసిస్టెంట్ సతీష్ కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## స్వర్ణ కవచంలో మెరిసిన మలయప్పస్వామి

**- తిరుమలలో ముగిసిన జ్యేష్టాభిషేకం**



**తిరుపతి, జూన్ 11 (జనస్వరం) :** తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం బుధవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయ దేవేరులతో కలిసి శ్రీమలయప్ప స్వామివారు బంగారు కవచంలో పునర్ దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్ప స్వామివారు ఉభయ నాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేద పారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్ర దీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, పేష్కార్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ డైరెక్టర్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో పలు రేషన్ షాపులను సందర్శన

**పాయకరావుపేట, జూన్ 11 (జనస్వరం) :** మండలంలోని పలు చౌక ధరల దుకాణాలను రాష్ట్ర పౌర సరఫరాల డైరెక్టర్ బోడపాటి శివదత్ సందర్శించారు. ఈ సంధర్భంగా అరట్లకోటలోని షాప్ నెంబరు 0338024 కొల్నాటి విఎస్ భాస్కరరావు, పట్టణంలోని షాప్ నెంబరు 0338041 యల్లపు అప్పలనాయుడు, షాప్ నంబర్ 0338042 అడపా బుల్లిదొర డిపోలను సందర్శించి అక్కడ లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ డీలర్లకు పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా పలువురు లబ్ధిదారులు శివదత్ తో మాట్లాడుతూ చౌక ధరల దుకాణాలు తిరిగి ప్రారంభించి మాకు చాలా మంచి చేశారని చెప్పారు. ఇది మంచి ప్రభుత్వమని శివదత్ కు తెలిపారు.



## ఎకో సెన్సిటివ్ జోన్ల పేరుతో జరుగుతున్న భూసేకరణను తక్షణమే ఆపాలి



**వి.ఆర్.పురం, జూన్ 11 (జనస్వరం) :** పాపికొండల నేషనల్ పార్క్ పరిధిలోని సుమారు 44 ఆదివాసీ గ్రామాల భూములను ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో ప్రభుత్వానికి స్వాధీనం చేయడం దారుణమని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పూనెం ప్రదీప్ కుమార్ మండిపడ్డారు. రేకపల్లిలో బుధవారం నిర్వహించిన ఆదివాసి గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "అటవీ శాఖ అధికారులు గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా, పీసా కమిటీ తీర్మానాలు లేకుండా, గ్రామ సభల పేరుతో సంతకాలు సేకరిస్తున్నారు. సర్పంచులపై ఒత్తిడి తెచ్చి అభిప్రాయాలు పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం" అని విమర్శించారు. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, "పోలవరం ప్రాజెక్టు పేరుతో ఒక వైపు ఆదివాసీ భూములు ముంపునకు గురవుతుంటే, మరోవైపు పాపికొండల అభయారణ్యాన్ని ఎకో సెన్సిటివ్ జోన్‌గా మార్చి మిగిలిన భూములను కూడా స్వాధీనం చేసుకోవడం కుట్రపూరితంగా మారింది. ఇది ఆదివాసీ జాతి మనుగడపై పెద్ద ప్రమాదం" అని హెచ్చరించారు. అటవీ హక్కుల చట్టం అమల్లో ఉన్నప్పటికీ, ఆదివాసీల అభిప్రాయం లేకుండానే భూసేకరణ జరగడం దారుణమని వ్యాఖ్యానించారు. "ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలి. గ్రామసభల ద్వారా సమగ్ర సమాచారం ప్రజలకు ఇవ్వాలి. దొడ్డిదారిన తీర్మానాలు చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు," అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలను సమీకరించి త్వరలో భారీ ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సోయం చిన్నబాబు, కారం సుందరయ్య, చిక్కాల రామారావు, కారం సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, తుర్రం బాబురావు, వేటగాని సూరి, సారా పాండురాజు, బీరబోయిన గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ లో అతి త్వరలో ఏఐ వైద్య సేవలు

**- 13వ స్నాతకోత్సవంలో టీటీడీ చైర్మన్**

**తిరుపతి, జూన్ 11 (జనస్వరం) :** తిరుపతిలో టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) మెడికల్ యూనివర్శిటీ పరిధిలో అతి త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత వైద్య సేవలను అందుబాటులోకి తెస్తామని టీటీడీ చైర్మన్ కమ్ మెడికల్ యూనివర్శిటీ చాన్సలర్ బొల్లినేని రాజగోపాల్ (బిఆర్) నాయుడు చెప్పారు. స్విమ్స్ 13వ స్నాతకోత్సవాన్ని బుధవారం టీటీడీకి చెందిన మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ హోదాలో టీటీడీ చైర్మన్ నాయుడు అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథులుగా మధురై ఎయిమ్స్ నుంచి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సి.ఇ.ఓ. డాక్టర్ హనుమంతరావు, తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణ అధికారి(ఈఓ) జె.శ్యామల రావు, టీటీడీ పాలకమండలి సభ్యులు సుచిత్ర ఎల్లా, ఎన్. సదాశివరావు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతో పాటు స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకడమిక్ (గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి) డాక్టర్ జి.రఘునందన్, స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్.బిట్లా, స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు సర్జికల్ అంకాలజి విభాగాధిపతి డాక్టర్ హెచ్.నరేంద్ర, అనస్థీషియా డాక్టర్ జానకి సుభద్ర సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఛాన్సలర్ ఆఫ్ స్విమ్స్ యూనివర్శిటీ బి.ఆర్.నాయుడు పట్టాలను అందుకున్న విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ.. 1993 సంవత్సరం లో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు దివ్య సంకల్పంతో మొదలైన శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) 30 ఏళ్లలో మహావృక్షమై రాయలసీమ ప్రజలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఇప్పుడు రోజుకు 1500 మంది ఓపిడి విభాగానికి హాజరవుతున్నారని, 750 మంది ఇన్ పేషంట్స్ చికిత్సలు పొందుతున్నారన్నారు. అలాగే రోజుకు 30నుంచి 50 ఆపరేషన్లు ఇక్కడ జరుగుతున్నాయని, పబ్లిక్ రంగంలోనే మొత్తం భారతదేశంలో 2వ మహిళా వైద్య కళాశాలగా శ్రీ పద్మావతి మెడికల్ కాలేజ్ ఏర్పడి సాలీనా 175 మంది మహిళా వైద్యులను తయారు చేస్తున్నదన్నారు. స్విమ్స్ కు టీటీడీ నుంచి సాలీనా రూ.60 కోట్లు రెవిన్యూ గ్రాంటు అందిస్తుండగా... ప్రాణదాన ట్రస్టు క్రింద మరో 24 కోట్లు ఇస్తున్నామన్నారు. వైద్య పరిశోధనల కోసం శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకం క్రింద నిధులు ఇవ్వబడుతున్నాయన్నారు. 2005 మంది విద్యార్థులకు ఉచిత భోజనం (సాలీనా రూ.5 కోట్లుతో) ఏర్పాటు చేశామని చెప్పారు. రూ.600 కోట్లతో కొత్త కట్టడాలు నిర్మితమతున్నాయని అందులో క్యాన్సర్ బ్లాక్, కార్డియో న్యూరో బ్లాక్, స్పెషాలిటీ బ్లాక్, సెంట్రల్ కిచెన్, సెంట్రల్ గోడౌన్, స్టాఫ్ క్వార్టర్స్, రోగుల కుటుంబీకులకు- చౌల్ట్రీ అందుబాటులోకి రానున్నాయన్నారు. స్విమ్స్ సర్వతోముఖాభివృద్ధికి మాజీ ఐ.ఏ.ఎస్. అధికారి ఐ.వి. సుబ్బారావు కమిటీ సూచనల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదంతో అదనంగా రూ.71కోట్ల నిధులు ఇస్తామన్నారు. ఎప్పటి కపుడు అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకుని మానవత్వంతో సమాజానికి వైద్యసేవలు అందించాలని సూచించారు. టీటీడీ ఈఓ మాట్లాడుతూ*...1986లో ఏర్పాటైన శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ రాయలసీమకు శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదించిన వరమని, ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో దినదినాభివృద్ధి చెంది ఈ రోజు 13వ స్నాతకోత్సవాన్ని జరుపుకుంటుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా స్విమ్స్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకట కోటిరెడ్డి, పీఆర్వో అధికారి రాజశేఖర్, సిబ్బంది అమర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, సుందర్, గణేష్, వైద్య విద్యార్థులు, విభాగాల అధిపతులు పాల్గొన్నారు.




# చింతపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి గాలిలోకి..!

**- ఆరు దశాబ్దాలుగా నిర్లక్ష్యం పాలన..**
**- గిరిజన రైతుల ఆవేదన**
**- కూటమి ప్రభుత్వం చొరవ చూపి చర్యలు తీసుకోవాలని మూడు మండలాల ప్రజల విజ్ఞప్తి.**

**చింతపల్లి, జూన్ 11 (జనస్వరం) :** చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మండలాల గిరిజన రైతులు చింతపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదే పదే పాలకవర్గాలు మారినా, నాయకులు మారినా.. మార్కెట్ యార్డులో అభివృద్ధి మాత్రం శూన్యంగానే కొనసాగుతోందని రైతులు





వాపోతున్నారు. గతంలో మావోయిస్టుల చేతిలో ధ్వంసమైన మార్కెట్ యార్డు ఇప్పటికీ శిధిలంగా మిగిలిపోయింది. కూలిపోయిన భవనాలు, పాడుబడిన నిర్మాణాలు, కనీస సమావేశాలకైనా సదుపాయాల్లేని పరిస్థితి అక్కడ గల ప్రాంతీయ రైతుల ఆవేదనను పెంచుతోంది. పదవులు చేపట్టిన మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు భవనాల పురోగతిపై పటిష్ట చర్యలు తీసుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మార్కెట్ యార్డుకు నిధులు మంజూరవుతున్నాయా...? మంజూరైతే అవి ఎలా వినియోగమవుతున్నాయన్నది గిరిజన రైతులకు ప్రశ్నగా మారింది. గడచిన ఆరు దశాబ్దాల్లో గిరిజన పంటల ప్రోత్సాహానికి,



రైతుల అవగాహనకు ఒక్క కార్యక్రమం కూడా జరగలేదని వాపోతున్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చిన పాలకవర్గం, వర్షానికి కారుతున్న షెడ్లకు సైతం మరమ్మత్తులు చేయకపోవడం గిరిజన రైతుల్లో మరింత నిరాశను నింపుతోంది. శిధిల దశకు చేరిన చింతపల్లి మార్కెట్ యార్డును పునర్నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం చొరవ చూపి, మార్కెట్ కమిటీకి నిష్క్రియంగా ఉన్న అధ్యక్ష, ఉపాధ్యక్షుల స్థానాల భర్తీ జరిపి, మూడు మండలాల గిరిజన రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎంపీపీ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తిరుపతి, జూన్ 11 (జనస్వరం) :** స్థానిక పద్మావతినగర్ లో నూతనంగా నిర్మించిన ఎంపీపీ స్కూల్ ను బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు



ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పీ-4 పాలసీ

**- ప్రతి ఇంటికి అభివృద్ధి - ప్రతి జీవితానికి ప్రగతి**
**- పీ 4 కింద పేద గొర్రెల కాపరికి అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**
**- రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**ఏలూరు, జూన్ 11 (జనస్వరం) :** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమానికి వన్నెతెచ్చే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిలుస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం దుగ్గిరాలలో పీ-4 విధానం కింద దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె.పట్టాభిలతో కలిసి దెందులూరుకు చెందిన పంది శ్రీను జీవనోపాధికి 100 గొర్రెలను మంత్రి అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రం అగ్రస్థానంలో ఉండాలనే లక్ష్యంతో రూపొందించిన పి-4 విధానం పేదరికంలో ఉన్న ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ దిశగా దెందులూరు నియోజకవర్గంలో స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పంది శ్రీను అనే వ్యక్తికి 100 గొర్రెలు అందజేసి వాటిని ఒక సంవత్సరంపాటు పెంచుకోవడం ద్వారా వాటి ద్వారా కలిగే సంతానాన్ని అతను ఉంచుకుని ఆ తర్వాత తిరిగి ఆ 100 గొర్రెలను అందజేస్తే వాటిని మరో కుటుంబానికి




అందించి వారి జీవన స్థితిని మెరుగుపరచేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్ ఆలోచన ఆదర్శనీయమని మంత్రి అభినందించారు. ఈ సందర్బంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో 500 జీవాలు పంది శ్రీను కలిగివుండి కొన్ని కారణాలవల్ల నష్టపోయాడన్నారు. తద్వారా వాటిని తిరిగి ఇతరులకు ఇవ్వాలనే ఆలోచన ఉందన్నారు. ఈ గొర్రెలన్నిటికి ఇన్సూరెన్స్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె.పట్టాభి మాట్లాడుతూ స్థానికి భాగస్వామ్యం, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా చూచుకోవడానికి, పేదరికం నిర్మూలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే సరైన నిర్వచనంతో కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు.

## లయన్స్ క్లబ్ హాఫీజ్ పేట డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**శేరిలింగంపల్లి, జూన్ 11 (జనస్వరం) :** నియోజకవర్గంలోని హాఫీజ్‌పేట డివిజన్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా బాలింగ్ గౌతమ్‌గౌడ్, కార్యదర్శిగా ఎన్. ఆనంద్ గౌడ్, కోశాధికారిగా కె.నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎన్.రామకృష్ణ, కె.నరేందర్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ సాయికుమార్ గౌడ్, మెంబర్‌షిప్ చైర్మన్‌గా ఎన్.మణికిరణ్ గౌడ్, సర్వీస్ కో ఆర్డినేటర్‌గా బి.లింగం గౌడ్, ఎల్‌సీఐఎఫ్ కో ఆర్డినేటర్‌గా కె.శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ చైర్మన్‌గా కె.వెంకటేష్ గౌడ్ నియమాకం అయ్యారు. డైరెక్టర్లుగా ఎన్. ధాత్రినాథ్ గౌడ్, ఎన్.బాబు గౌడ్, పవన్ గౌడ్, ఆర్.మల్లేష్ గౌడ్, ఎన్.దేవేందర్ గౌడ్, ఎన్.శ్రీనివాస్ గౌడ్, ఎన్.రాకేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, ఎన్.సింధు గౌడ్, ఎన్.పుష్ప గౌడ్, లింగం గౌడ్, గోపాల్ గౌడ్‌లను నియమించారు.



Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690,
REGD NO :APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా.. యువతరం ముందుకు సాగాలి

**శ్రీశైలం, జూన్ 11 (జనస్వరం) :** శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం శ్రీశైలం టౌన్ సిఐ.జి. ప్రసాదరావు డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు సమావేశం నిర్వహించారు. నంద్యాల జిల్లాఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్, ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సూచనల మేరకు శ్రీశైలం సిఐ జి. ప్రసాదరావు, స్థానిక సిబ్బందితో పాటుగా కర్నూల్ ఈగల్ సెల్ ఎస్ఐ. సృజన్ కుమార్ నంద్యాల జిల్లా, శ్రీశైలం గ్రామం, మండలంలో డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు సమావేశం నిర్వహించడంతో ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజలు యువకులు, ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. సమావేశంలో సిఐ జి.ప్రసాదరావు మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య నేడు కేవలం ఒక






ప్రాంతానికో, రాష్ట్రానికి పరిమితం అయిన సమస్య కాదు. ప్రపంచంలో ఏ చిన్న ప్రాంతంలో నైనా ఉన్న సమస్యల్లో అతి ప్రధానమైంది. ఈ డ్రగ్స్ వ్యసనాల బారినపడుతున్న వారు తమ అమూల్యమైన ఉజ్వల జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాలను, మొత్తం సమాజాన్నీ సమస్యలోకి నెట్టేస్తున్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా నేటి యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలి. రాష్ట్రంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఈగల్ సెల్ స్థాపించబడింది. డ్రగ్స్ నివారణ టోల్ ఫ్రీ నెంబర్ 1972.డ్రగ్స్ ఎవరైనా రవాణా చేసిన అమ్మిన వారు ఎన్.డీ.పీ. ఎస్, యాక్ట్ ప్రకారం శిక్షించబడుతారన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి ఆదర్శంగా ఏలూరు జిల్లా

**- ఈథియోపియా బృందానికి ప్రేరణ**

**ఏలూరు, జూన్ 11 (జనస్వరం) :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవడం కోసం ఈథియోపియా నుండి వచ్చిన 12 మంది సభ్యులతో కూడిన బృందం, ఏలూరు జిల్లా అంపపాలెం గ్రామాన్ని సందర్శించింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకటేష్ నాయకత్వంలో వాస్సార్ ల్యాబ్స్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ (Vassar Labs IT Pvt Ltd), ప్రొటియన్ సంస్థల అధికారులతో కలిసి ఈ బృందం ప్రకృతిక వ్యవసాయ రైతులతో పరస్పర పరిచయ కార్యక్రమం నిర్వహించింది. బృందం స్థానిక మెంటార్ కె. రంగయ్య చేస్తున్న 5 పొరల ప్రకృతి వ్యవసాయ మోడల్ను పరిశీలించింది. ఈ మోడల్లో 30 రకాల జీవ వైవిధ్య పంటలు సాగుచేస్తుండగా, రైతులు వినియోగిస్తున్న ప్రకృతిక పద్ధతుల గురించి విపులంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు ప్రకృతి వ్యవసాయం గురించి ఉన్న అవగాహన ఉన్నప్పటికీ రైతులు సంపూర్ణంగా దాన్ని ఎందుకు స్వీకరించలేకపోతున్నారు అనే అంశంపై చర్చించారు. అనంతరం, గుండుగోలాను గ్రామంలో గోపాలకృష్ణ అనే రైతు పొలాన్ని సందర్శించిన బృందం, అక్కడ ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్ తయారీ కేంద్రాన్ని (NPM షాప్) పరిశీలించింది. ఈ సందర్భంగా వారు సీడ్ పెలెటైజేషన్, అగ్నాస్త్రం, ధృవ జీవామృతం, బీజామృతం, దశపర్ణి వంటి పద్ధతుల తయారీని ప్రత్యక్షంగా చూశారు. తదుపరి, రైతు స్థలంలో ఏర్పాటు చేసిన ATM (Any Time Money) మోడల్ ను కూడా పరిశీలించారు. ఇందులో



25 రకాల పంటలు సాగు చేసి ఆదాయాన్ని పొందుతున్న తీరును చూసి వారు ఆకట్టుకున్నారు. కేవలం వ్యక్తిగత అవసరాలకు కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సాగు చేస్తున్న రైతుని వారు ప్రశంసించారు. ఆ తర్వాత బృందం స్వయం సహాయ సంఘం (SHG) సమావేశంలో పాల్గొని, సభ్యులతో చర్చించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా గణజీవామృతం, ధృవ జీవామృతం, బీజామృతం, ఎగ్ అమైనో, ఫిష్ అమైనో ఆమ్లాలు వంటి బయో ఇన్పుట్లను పరిశీలించి, శ్రద్ధతో నేర్చుకున్నారు. ఈ సందర్శన ద్వారా ప్రకృతి వ్యవసాయంపై అనేక విలువైన అవగాహనను పొందినట్టు ఈథియోపియా బృందం సభ్యులు తెలిపారు. రైతుల కృషి, నిబద్ధత, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సాగు చేస్తున్న విధానం వారిని ఎంతో ప్రభావితం చేసిందని వారు పేర్కొన్నారు.

# 20న రైతులకు అన్నదాత సుఖీభవ

**- వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేస్తున్నాం**
**- సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నాం**
**- యంత్రపరికరాల, డ్రోన్లు అందిస్తున్నాం**
**- వంగూరులో నాగలితో పొలం దున్ని 'ఏరువాక పూర్ణిమ' కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు**

**పెదవేగి, జూన్ 11 (జనస్వరం) :** ఈనెల 20వ తేదీ నుండి రాష్ట్రంలోని రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు చెప్పారు. పెదవేగి మండలం వంగూరు గ్రామంలో బుధవారం నాగలితో పొలం దున్ని 'ఏరువాక పూర్ణిమ' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, హార్టికల్చర్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, దెందులూరు ఎమ్మెల్యే, చింతమనేని ప్రభాకర్, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక పరిస్థితులు అనుకూలించనప్పటికీ రైతులకు మేలు చేసే కార్యక్రమంలో మాత్రం ఎటువంటి రాజీ పడేదిలేదన్నారు. గత ప్రభుత్వం రైతు సంక్షేమంపై మాటలకే పరిమితమైందని, చేతలలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం రైతులకు బకాయిపడిన 1640 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించామని, రబీ, ఖరీఫ్ సీజన్లో ధాన్యం పండించిన రైతులకు ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ధాన్యం అందించిన 24 గంటలలోగా ధాన్యం సొమ్మును రైతుల ఖాతాలో జమచేసి ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతులకు పచ్చా రొట్టి విత్తనాలు అందిస్తున్నామని, భూసార పరీక్ష ఫలితాలను రైతులకు అందించి సూక్ష్మ పోషకాలు రైతులకు అందిస్తున్నామన్నారు. రైతులకు సాగులో యాంత్రీకరణను ప్రోత్సహించి, యంత్రపరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. సాగులో రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రసాయనిక ఎరువుల వినియోగం బాగా పెరిగిందని, దానిని పూర్తిగా నివారించడానికి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయం కారణంగా ప్రజలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభించడమేకాక,



రైతుకు సాగు ఖర్చు తగ్గుతుందని, పంటలకు అధిక ధర, భూసారం కూడా పెరుగుతుందన్నారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులకు మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలైన హార్టికల్చర్, ఆక్వా రైతులను కూడా ఆదుకుంటున్నామని, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పథకాలను 50 నుండి 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. ఏలూరు జిల్లాలో కోకో రైతుల సమస్య, గుంటూరు మిర్చి రైతుల సమస్య, చిత్తూరులో మామిడి రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి రవికుమార్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభృతులు పాల్గొన్నారు.

## భారతీయ వారసత్వ సంపద యోగా

**- అందరికీ చేరువ చేయాలన్నదే యోగాంధ్ర లక్ష్యం**
**- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**విజయవాడ, జూన్ 11 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** శ్వాసపై ధ్యాసతో శరీరాన్ని, మనసును ఒకే బాటలో నడిపిస్తూ ఆరోగ్యాన్ని చిగురింపజేసే భారతీయ వారసత్వ సంపద యోగాను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరువ చేయాలన్నదే యోగాంధ్ర-2025 లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో యోగా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మాసోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రముఖంగా బుధవారం నాడు బెరం పార్క్, కృష్ణానదిపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో జరిగిన "యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా" కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 వాటర్ క్రాఫ్ట్స్పై సుమారు 2000 మందితో యోగాసనాలు చేయించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే ఘనత సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ముఖేష్ కుమార్ మీనా ఐఏఎస్, అజేయ్ జైన్ ఐఏఎస్ హాజరై, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి బెలూన్లు వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఇతర అతిథులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, "విజయవాడ వరల్డ్ రికార్డుల పుట్టినిల్లు లాంటిది. ఇటీవలే సీఎం చంద్రబాబు



నాయుడు ఐదు వేల డ్రోన్లతో వన్ టైమ్ ఫ్లై వాల్ నిర్వహించి ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు కృష్ణా నదిపై యోగా వేదికగా మరో గొప్ప ఘట్టానికి సాక్ష్యమవుతున్నాం," అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరుండే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఐదు లక్షల మందితో యోగా నిర్వహించి మరో వరల్డ్ రికార్డ్ సాధించేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ఫ్లోటింగ్ యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగానికి, విజయవాడ మున్సిపల్ అధికారులకు ఎంపీ శివనాథ్ అభినందనలు తెలిపారు. అంతేగాక, ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రపంచ రికార్డులో భాగస్వాములైన ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. "కొండపల్లిలో కూడా యోగా డే నిర్వహిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా యోగాపై అవగాహన పెంచడం ద్వారా ప్రజల జీవనశైలిలో శాశ్వత మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం" అని ఎంపీ స్పష్టం చేశారు.

## రొట్టెల పండుగ నిర్వహణను అత్యంత ప్రణాళికాబద్ధంగా చేపట్టండి

**- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**




**నెల్లూరు, జూన్ 11 (జనస్వరం) :** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగ నిర్వహణను అత్యంత ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని వివిధ విభాగాల అధికారులకు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి రొట్టెల పండుగ నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఎమ్మెల్యే బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జులై 6వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు పండుగ జరిగే దర్గా ప్రాంగణంలో జోన్ల వారీగా విభాగాల ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, హై మాక్స్ విద్యుత్ లైట్లు, తాత్కాలిక అంతర్గత దారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, బ్లీచింగ్, సున్నం, మొబైల్ టాయిలెట్లు, బయో టాయిలెట్లు, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు, సి.సి కెమెరాలు, పార్కింగ్ ఏర్పాట్లు, మైక్ అనౌన్స్మెంట్, ఘాట్ ప్రాంతంలో షవర్ల ఏర్పాటు, దుకాణాల మార్కింగ్, రూట్ మ్యాప్ ల ప్రదర్శన, బారికేడ్ల నిర్మాణం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రొట్టెల పండుగ నిర్వహణలో గత ఏడాది జరిగిన లోపాలను గుర్తించి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. దర్గా కమిటీ ప్రతినిధులను సమన్వయం చేసుకుని అన్ని సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, కమిషనర్ వై.ఓ నందన్, రూరల్ నియోజకవర్గం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈ.ఈ శేషగిరిరావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఆర్డీవో అనూష, డి.ఎస్.పి సింధు ప్రియ, పోలీసు, విద్యుత్, టూరిజం, మత్స్యశాఖ తదితర ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరికలు, ఆహ్వానించిన హోంమంత్రి అనిత



**పాయకరావుపేట, జూన్ 11 (జనస్వరం) :** పాయకరావుపేటలో నూతనంగా ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత సమక్షంలో వార్డు మెండర్ పెంకె గోవిందు సహా 150 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. హోంమంత్రి అనిత స్వయంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## పాయకరావుపేటలో టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభించిన హోం మంత్రి వంగలపూడి అనిత

**పాయకరావుపేట, జూన్ 11 (జనస్వరం) :** పట్టణంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టీడీపీ నూతన కార్యాలయాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ పార్టీ కార్యాలయాన్ని అన్ని సదుపాయాలు, సరికొత్త హంగులతో ఏర్పాటు చేసిన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ యాళ్ల వరహాలబాబు, మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్ (పద్దు)లను ప్రత్యకంగా అభినందించారు. మండలంలోని ప్రజల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలు, అర్జీలను ఈ కార్యాలయంలో స్వీకరించి వాటి పరిష్కారానికి నక్కపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ అర్జీలను తన క్యాంపు ఆఫీసులోని తన సిబ్బంది తక్షణమే పరిష్కరిస్తారని చెప్పారు. ఈ నూతన కార్యాలయానికి అవసరమైన కంప్యూటర్, ప్రింటర్ అందిస్తానని తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజవర్గంలో జరుగుతోన్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ యాళ్ల వరహాలబాబు, మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్ (పద్దు), జనసేన పార్టీ సీనియర్ నాయకులు, విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం బుజ్జి, సివిల్ సప్లయ్ కార్పోరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, పార్టీ సీనియర్ నాయకులు గూటూరు శ్రీనివాసరావు, పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీను, బొందు కాశీ విశ్వనాథ్, జూరెడ్డి ప్రసాద్, మైలపల్లి అశోక చక్రవర్తి,



మల్లపురెడ్డి రమాకుమారి, పెదిరెడ్డి పద్మావతి, దేవాదుల మంగా దేవి, కట్టా శ్రీను, పల్లా విలియం కేరీ, ఏడిద సురేష్, గంపల చినరాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, సలికే చిన వెంకటరమణ, కుందూరు కుమార్, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామవరం గ్రామస్థులతో హోం మంత్రి అనిత ముఖాముఖీ

**పాయకరావుపేట, జూన్ 11 (జనస్వరం) :** మండలంలోని నామవరం గ్రామస్థులతో బుధవారం హోం మంత్రి వంగలపూడి అనిత ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హోం మంత్రి అనిత ప్రజలతో మమేకం అవ్వడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధింత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. జల్లూరు, పందూరు బ్రిడ్జిల నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి కానున్నాయన్నారు. రేవు పోలవరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పాయకరావుపేట పట్టణంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు





చేస్తున్నామని చెప్పారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా త్వరలోనే మారుస్తున్నామని అన్నారు. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ, స్టీల్ ప్లాంట్ రాకతో పెద్ద సంఖ్యలో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. త్వరలో పూర్తి స్థాయిలో ఇంటింటికీ కుళాయిల ద్వారా త్రాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు. నామవరం గెడ్డకాలువను వెంటనే శుభ్రం చేయించాలని అధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కురందాసు శివ, ఎంపీపీ ఇసరపు పార్వతి, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్ (పద్దు), పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొర్ల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పల్లా బాబూరావు, వార్డు మెంబరు షేక్ వెంకా సాహెబ్, తహశీల్దారు గారా ఆనందరావు, మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ చింతలపాటి రవికుమార్ వర్మ, పంచాయతీ కార్యదర్శి ఎమ్ మల్లిఖార్జునాచారి, మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "మాకు బుద్ధ విగ్రహం కావాలి"

**భైంసా, జూన్ 11 (జనస్వరం) :** ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో బుద్ధ విగ్రహ పునః ప్రతిష్ట కోసం బుద్ధ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు హస్డే దేవదాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం వెంటనే స్పందించి బుద్ధ విగ్రహ ప్రతిష్ట కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలి. ఇది మా హక్కు, న్యాయమైన డిమాండ్," అని అన్నారు. బోరిగాం గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం సభ్యులు దీక్షలో పాల్గొని "We want justice" అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, శాంతియుత ఆందోళనకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారులు జంగ్మే గిరిధర్, జాడే గంగాధర్, జనరల్ సెక్రటరీ హాట్టే రావ్ లక్ష్మణ్, సోన్ కాంబ్లె దిగంబర్, బీఎస్ఐ కేంద్రం శిక్షకులు చంద్రే లక్ష్మణ్, రాజక సంఘం సభ్యులు సుం కేటీ శ్రీనివాస్, దగ్డే దళిత ఆనంద్, బీఎస్ఐ తానూర్ కార్యకర్త బన్సోడ్ గంగాధర్, హాట్టే రావ్ దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

**శంఖవరం, జూన్ 11 (జనస్వరం) :** రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, వారి అభ్యున్నతికి పాటుపడడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. శంఖవరం మండలంలోని వజ్రకూటం, కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తైనదని, ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 4 మండలాల్లోనూ సుమారు 40 కోట్ల రూపాయులతో సిసి రోడ్లు, బిటి రోడ్లు వేసామని, అంగన్వాడి భవనాలు నిర్మించామని, నేడు 12 కోట్ల రూపాయుల మేర అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలో భాగస్వామిని చేస్తున్నట్లు తెలిపారు. తాను తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ తన భర్త దివంగత నేత వరుపుల రాజా తనకు నియోజకవర్గంలో ఒక మంచి కుటుంబ సభ్యుల్లాంటి పార్టీ శ్రేణులను అప్పగించారని, వీరందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానన్నారు. తాను చేస్తున్న అభివృద్ధికి సీఎం చంద్రబాబు, కూటమి నేతల సహకారం ఎనలేనిదన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధే పరమావధిగా పని చేస్తుందన్నారు. రైతన్నలను ఆదుకునేందుకు రాయితీపై ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలను అందించడం, గోశాలలను మంజూరు చేయడం ద్వారా వ్యవసాయ రంగంపై రైతన్నలకు మక్కువ పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వజ్రకూటంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ ఆధ్వర్యంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే సత్యప్రభలకు ఘన స్వాగతం పలకగా సుమారు రూ.2కోట్లతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం కత్తిపూడిలో రాష్ట్ర టీఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు వెన్నా శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభకు ఘన స్వాగతం పలకగా, స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపాన్న నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. శంఖవరంలో ప్రత్తిపాడు నియోజకవర్గం టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో భారీ బాణా సంచా కాల్పులు, మేళ తాళాలతో ఎమ్మెల్యే సత్య ప్రభ కు ఘన స్వాగతం పలకగా, డిఎల్ఎఫ్ నిధులు 59 లక్షలతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్, కరణం సుబ్రహ్మణ్యం, మేకల కృష, టీడీపీ నేతలు యాళ్ళ జగదీష్, బొదిరెడ్డి గోపాలకృష్ణ, జ్యోతుల పెదబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు బద్ది రామారావు, టీడీపీ నేతలు బొర్రా వాసు, వర ప్రసాద్, చింతనీడి కుమార్, బొర్రా లచ్చబాబు, బద్ది రామకృష్ణ, ఎంపీడీఓ ప్రసాద్, తహశీల్దార్ తాతారావు, ఇఓ అండ్ పిఆర్డీ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు నూతన సీడీపీఓగా పర్వత వెంకటలక్ష్మి



**శంఖవరం, జూన్ 11 (జనస్వరం)!:** స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం నూతన సీడీపీఓగా పర్వత వెంకటలక్ష్మి నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ సీడీపీఓగా పనిచేస్తున్న టిడిఆర్ పద్మావతి ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. నూతనంగా బదిలీపై శంఖవరం వచ్చిన సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మి స్వగ్రామం కూడా శంఖవరం కావడం విశేషం. వెంకటలక్ష్మి గన్నవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండి బదిలీపై వచ్చారు. బుధవారం సాయంత్రం శంఖవరం కార్యాలయానికి వచ్చిన సీడీపీఓ వెంకటలక్ష్మి బాధ్యతలు స్వీకరించగా, కార్యాలయం సిబ్బంది, అంగన్వాడి నేతలు పుష్పగుచ్ఛాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. శంఖవరం నుండి బదిలీపై వెళ్ళిన సీడీపీఓ పద్మావతి గడిచిన రెండు నెలలుగా రౌతులపూడి మండలంలోని రామకృష్ణాపురం అంగన్వాడి కార్యకర్త తొలగింపు ప్రక్రియతో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే సీడీపీఓ పద్మావతి బదిలీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# శ్రీ పాలేటి గంగమ్మ జాతరలో పాల్గొన్న జనసేన రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ దారం అనిత

**- చిప్పిలి గ్రామంలో ఘనంగా అమ్మవారి జాతర మహోత్సవం**

**మదనపల్లె, జూన్ 11 (జనస్వరం ప్రత్యేక ప్రతినిధి) :** మండలంలోని చిప్పిలి గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రద్ధా భక్తులతో నిర్వహించిన శ్రీ పాలేటి గంగమ్మ అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ దారం అనిత ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువు మిట్ట పై వెలసిన పాలేటి గంగమ్మ అమ్మవారి దర్శనం కలగడం ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగించిందని వ్యాఖ్యానించారు. ఆలయ కమిటీ సభ్యులు దారం అనిత గారికి ఘనంగా స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. జాతరలో తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం అమ్మవారి మహిమను కొనియాడుతూ, గ్రామ దేవతల పట్ల ప్రజల భక్తి భావం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ



నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాలేటి గంగమ్మ జాతర చిప్పిలి గ్రామ ప్రజల ఆరాధ్యోత్సవంగా ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తున్నారు.

# గుంతకల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అహుడా చైర్మన్‌ను కోరిన జనసేన నేత వాసగిరి మణికంఠ

**అనంతపురం, జూన్ 10 (జనస్వరం) :** అహుడా పరిధిలో గుంతకల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ, అహుడా చైర్మన్, జనసేన ఉమ్మడి అనంత జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం పట్టణంలోని అహుడా కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో గుంతకల్ నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో అభివృద్ధి వెనుకబడిందని, అర్బన్ డెవలప్‌మెంట్ రంగంలో విశేష నిధులు కేటాయించి ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందేలా చూడాలని కోరారు. ఈ విషయమై డాక్యుమెంట్ రూపంలో అభిప్రాయాలు, అభ్యర్థనలతో కూడిన నివేదికను అహుడా చైర్మన్‌కు అందజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉమ్మడి అనంత జిల్లా నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించాలని, పార్టీ ఆవిర్భావం నాటి నుండి కృషిచేసిన కార్యకర్తలకు గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకోవాలని మణికంఠ కోరారు. టీసీ వరుణ్ ఈ అభ్యర్థనలపై సానుకూలంగా స్పందిస్తూ, "గుంతకల్ నియోజకవర్గ



అభివృద్ధికి నిధులు కేటాయించేలా కృషి చేస్తాను. అలాగే పార్టీకి కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకుంటాను. కూటమి ప్రభుత్వం భాగస్వామిగా, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు వందశాతం అందేలా చూస్తాం," అని హామీ ఇచ్చారు. ఈ భేటీ నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి పథకాలకు నూతన దిశగా తీసుకెళ్లే అవకాశముందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# బక్రీద్ శుభ సందర్భంగా రియాద్‌లో జనసేన గల్ఫ్ సభ్యుల సమావేశం

**సౌదీ అరేబియా, జూన్ 10 (జనస్వరం) :** సౌదీ అరేబియా సెంట్రల్ రీజియన్‌లోని రియాద్ పరిధిలో బక్రీద్ పండగ శుభ సందర్భంగా జనసేన పార్టీ గల్ఫ్ విభాగం ఆధ్వర్యంలో ఆత్మీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. గల్ఫ్ జనసేన కన్వీనర్ అమీర్ ఖాన్ మాట్లాడుతూ, పార్టీ మీద ప్రేమతో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా నాయకుడు, కాపు యువత జిల్లా అధ్యక్షుడు మారిశెట్టి అజయ్ బాబు సేవలను గుర్తు చేశాడు. కార్యక్రమానికి వీడియో కాల్ ద్వారా దుబాయ్ నుంచి గల్ఫ్ జనసేన నేషనల్ కన్వీనర్ త్రిమూర్తులు, కువైట్ నుంచి కన్వీనర్లు కంచన శ్రీకాంత్, రామచంద్ర నాయక్, బహరేన్ నుంచి చందక రాందాస్, మారిశెట్టి అజయ్ బాబు పాల్గొని అభినందనలు తెలియజేశారు. సభను ఉష స్వాగతోపన్యాసంతో ప్రారంభించగా, చేతనా సమన్వయంతో మురారి, గుండు బోగుల రమ్య, గురు కిరణ్, సీతారామ్, గోవింద్, ఎర్రన్న, ఆనందరాజు, యాకూబ్ ఖాన్ లను పరిచయం చేశారు. భవన నిర్మాణ కార్మికుల తరపున రావూరి శ్రీనివాస్, చౌదరి, వీరన్న కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరమహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరై మంచి క్రమశిక్షణతో సభను జయప్రదం చేశారు. వివిధ తెలుగు సంఘాల ప్రతినిధులు రంజిత్, మల్లేష్, స్వామి జనసేనకు అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. త్వరలో ఏర్పాటు చేయబోయే పార్టీ సెంట్రల్ రీజియన్ కమిటీపై దిశానిర్దేశం చేశారు. ఉష, రమ్య, మురారి, గురు కిరణ్, రావూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కలసి పని చేయాలని, పవన్ కళ్యాణ్ ఆశయాలను సౌదీలో తెలుగు ప్రవాసులకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఎర్రన్న, ఆనందరాజు, యాకూబ్ ఖాన్, సీతారామ్ పార్టీ యాక్షన్ ప్లాన్‌పై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రంజిత్



చిట్టులూరి గతంలో పార్టీ పునర్నిర్మాణానికి చేసిన కృషిని వివరించాడు. సభలో ఆళ్ల చంద్రశేఖర్ కుమార్తె కార్తీక పవన్ కళ్యాణ్‌పై పాట పాడి జనసైనికుల్లో ఉత్తేజం నింపగా, ఆనందరాజు కుమార్తె రితిక పవన్ కళ్యాణ్ చిత్రాన్ని చిత్రించి తన అభిమానాన్ని చాటింది. ఈ చిన్నారులు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు సురేఖ, సాయి దుర్గ, పావని, రమా కుమారి, మనుశ్రీ, కోకిలతో పాటు జనసైనికులు ఇబ్రహీం, అప్పాజీ, అంజి, వెంకట నాగేశ్వర రావు, కుటుంబ రావు, లోకేష్, చంద్రశేఖర్, అయ్యప్ప, హరీష్, మసూద్, బొమ్మ శ్రీను, మధు, కేదార్, కరీ ముల్లా, గంగాధర్, సిద్ధిక్, స్వామి, శ్రీని, ముజామిల్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఇటు 200 మందికి పైగా జనసైనికులు, వీరమహిళలు కుటుంబాలతో పాల్గొని "జై జనసేన, జై పవన్ కళ్యాణ్" నినాదాలతో ప్రాంగణాన్ని మారుమోగించారు. కార్యక్రమం అంచనాలను మించి విజయవంతం కావడంతో అమీర్ ఖాన్, మురారి, ఉష తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.





# ప్రయివేటులో పుస్తకాల దందా

**- యూనిఫాం, బెల్టుల పేరుతోనూ దోపిడీ**
**- పాఠశాలలోనే కొనాలంటూ నిబంధన**



తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. కర్నూలు జిల్లాలో 745 ప్రయివేటు పాఠశాలలు, నంద్యాల జిల్లాలో 559 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి, దీంతో తప్పక అడిగిన డబ్బులు చెల్లించి షాపుల్లో మాదిరిగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని కొనుగోలు చేస్తున్నారు మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై ఎస్ఎఫ్ఐ ప్రశ్నించినప్పుడు మాత్రమే నామమాత్రంగా అధికారులు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారు. అంతేతప్ప దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు.

# దుక్కులు దున్నిన అనంతపురం కలెక్టర్

**- ఏరువాక పౌర్ణమి రోజు విత్తనాలు వేసిన వినోద్‌కుమార్**

**అనంతపురం, జూన్ 11 (జనస్వరం) :** ఏరువాక పౌర్ణమి సందర్భంగా అనంతపురం జిల్లాలో రైతులు పంటలను సాగు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం కొర్రకోడు గ్రామం పరిధిలో "ఏరువాక పౌర్ణమి" సందర్భంగా వ్యవసాయ పొలంలో కలెక్టర్ వి.వినోద్‌కుమార్ నాగలిపట్టి దుక్కులు దున్ని విత్తనం వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మంచి వర్షాలు పడి పంటలు బాగా పండాలని ఆశించారు. ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, ఇప్పటికే సబ్సిడీ వేరుశనగ, ఇతర విత్తనాల పంపిణీ మొదలైందన్నారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను, సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా ''జర్నలిస్టుల డిమాండ్స్ డే''

జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పిలుపు మేరకు "జర్నలిస్టుల డిమాండ్స్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అధికారులకు మెమోరాండాలు సమర్పించారు. సమాజంలో ప్రభుత్వానికి – ప్రజలకు మధ్య అనుసందానంగా ఉంటూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పని చేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, రిటైర్ అయిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల దాడులు జరగకుండా కమిటీని ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీలో ఎపిడబ్లుజెఎఫ్ కు ప్రాతినిధ్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధులైన జర్నలిస్టులకు రాష్ట్ర కేంద్రంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలనే మొదలైన 11 డిమాండ్స్ తో కూడుకున్న వినతిపత్రం తహసీల్దార్లకు అందజేశారు.



